TIMES OF VARTHA (03-02-2025)M_times of varha main (13-2).qxd 2/3/2025 6:01 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ సోమవారం, 03 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 178 పేజీలు 06 వెల : 6/-




## 15లోపు పంచాయతీ నోటిఫికేషన్..

- కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు
- ఖమ్మం జిల్లా పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
ఈ నెల 15వ తేదీ లోపు పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖ మ్మం జిల్లా, వైరా మండలంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఆయన ఆదివారం పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు వస్తున్నందున కార్యకర్తలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టించి తీరుతామని అన్నారు. విప్పలమడకలో మేడా సంపత్ అనే ఓ విలేకరి తల్లి ఇటీవల మరణించటంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఇదే సమయంలో పలువురు రైతులు మంత్రినికలిసి తమ వరి ధన్యాన్ని కొనుగోలు చేయటంలో అధికారులు అలసత్వం వహిస్తున్నార ని విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన రైతులు పండించిన ధా న్యాన్ని చివరి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. వెంటనే ఖ మ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్‌కు ఫోన్ చేసి జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా తక్షణమే చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను

మిగతా 5లో..

# ‘లెక్క’ తేలింది..

### రాష్ట్రంలో తేలిన బీసీల లెక్క.. సర్వే వివరాలను వెల్లడించిన సబ్ కమిటీ

- రాష్ట్రంలో బీసీలే అధికం
- 4న క్యాబినెట్ ముందుకు
- అదేరోజు అసెంబ్లీకి సమర్పణ
- కులగణన నివేదికపై ప్రత్యేక చర్చ : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్రంలో కులగణన లెక్క తేలింది. ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తాని యా రాష్ట్రంలో కులగణన అంశంపై రూపొందించిన నివేదికను మంత్రివర్గ ఉప సంఘానికి అందజేశారు. మంత్రివర్గ ఉప సంఘం సమావేశమై నివేదికపై చర్చించిన అనంతరం మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష అని చెప్పారు. రాహుల్‌గాంధీ కోరిక మేరకు రాష్ట్రంలో సామాజక, కులగణన సర్వే చేపట్టామని వివరించారు. మన దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి జనగణన జరుగుతున్నద న్నారు. అసలైన పేదలను గుర్తించేందుకు వీలుపడే కులగణన మాత్రం ఇంతవరకు జరగలేదని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానించిందని చెప్పారు. బలహీనవర్గాల అభ్యున్నతికి అవసరమైన వివరాల సేకరణ కోసం కులగణన చేపట్టామన్నారు. సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారని చెప్పారు. రాష్ట్రంలోని 96.9 శాతం మంది అంటే 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొని తమ వివరాలను తెలియజేశారని మంత్రి తెలి పారు. 3.1 శాతం మంది అంటే 16 లక్షల మంది వివిధ కారణాల వల్ల తమ వివరాలను చెప్పలేదని వివరించారు. రాష్ట్ర మొత్తం జనాభా 3.70 కోట్లని చెప్పారు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం జరిగిందనీ, సర్వేను అడ్డుకోవాలని కొందరు ప్రయ త్నించినా అధికారులు విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. 4న కులగణన నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ముందు పెడతామనీ, అందులో చర్చించిన అనంతరం అదేరోజు అసెంబ్లీలో ప్రవేశపెడతామని చెప్పారు. సమాజంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తోందని గుర్తు చేశారు. మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

**ఇదీ లెక్క.. (శాతాల్లో)**

- బీసీలు 46.25
- ముస్లింలలో బీసీలు 10.08
- మొత్తం బీసీలు 56.33
- ఎస్సీలు 17.43.., ఎస్టీలు 10.45
- ముస్లింలతో కలిసి ఓసీలు 15.79

## 4న ప్రత్యేక అసెంబ్లీ

### అదే రోజు క్యాబినెట్

### కులగణనపై ప్రత్యేక చర్చ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరచనుంది. ఈ నెల 4న ఉదయం 11 గంటలకు నిర్వహించేందుకు ఆదేశాలిచ్చింది. అదే రోజు అసెంబ్లీకి ముందుగా ప్రత్యేక మంత్రివర్గ సమావేశం జరగనుంది. అందులో కులగణన నివేదికపై చర్చించి ఆమోదం పొందిన తర్వాత అసెంబ్లీలో కులగణన నివేదికను ప్రవేశపెడతారు. సమగ్ర ఇంటింటి కులగణన సర్వే నివేదికను ఆదివారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలోని క్యాబినెట్ సబ్‌కమిటీకి ప్రణాళిక శాఖ సమర్పించిన సంగతి తెలిసిందే. సోమవారం ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య న్యాయ కమిషన్ తమ నివేదికను క్యాబినెట్ సబ్‌కమిటీకి అందజేస్తారు. ఈ మేరకు అధికారికంగా సన్నాహాలు జరుగుతున్నాయి.





## కేంద్రంపై యుద్ధమే

- కిషన్‌రెడ్డి, సంజయ్ పదవులకు రాజీనామా చేయాలి
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై బీజేపీ వివక్ష
- నేడు దిష్టిబొమ్మల దగ్ధానికి పిలుపు
- కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా ధర్నాలో మహేష్‌కుమార్‌గౌడ్ ఆగ్రహం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
కేంద్రంలోని బీజేపీ సర్కారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీజేపీపై యుద్ధం ప్రకటించారు. రాష్ట్రానికి ఒక పైసా తీసుకురాని కేంద్ర మంత్రులు జి కిషన్‌రెడ్డి, బండి సంజరుకుమార్ తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌ను అడ్డం పెట్టుకుని రాష్ట్రాల సమగ్రతను దెబ్బతీసి, ఆధిపత్యం చెలాయించాలనే కుట్రను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై బీజేపీ వివక్ష చూపిస్తున్నదని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా భారీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా తెలంగాణపై కేంద్రం వైఖరికి నిరసనగా ఆందోళన నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి రాజకీయాలను పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర నిధులిచ్చే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తామన్నారు. కేంద్ర మంత్రులకు రాష్ట్రాభివృద్ధి పట్టదా? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కోసం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఒంటరి పోరాటం చేస్తారని చెప్పారు. తెలుగింటి కోడలు నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సమగ్రాభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే కేటాయించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణతోసహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై

మిగతా 5లో..

## కేంద్ర పథకాల్లో 95 శాతం తెలంగాణకు లబ్ధి

### కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
కేంద్ర బడ్జెట్‌లో పేర్కొన్న మేరకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాల్లో 95 శాతం పథకాల్లో తెలంగాణకు లబ్ధి చేకూరుతుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. అలాగే రాష్ట్రంలో నమోదై ఉన్న 10 లక్షల ఎంఎస్ఎంఈలకు ప్రయోజనం భారీ ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు, మంత్రులు చేస్తున్న విమర్శలు, ఆదివారం నాడు ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసనపై కిషన్‌రెడ్డి స్పందించి మీడియాతో మాట్లాడారు. అలాగే స్టార్టప్‌లకు రూ.10 వేల కోట్లతో నిధులు ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ స్టార్టప్‌లకు ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కేంద్రంలో తెలంగాణ

మిగతా 5లో..

## అన్నపూర్ణ తెలంగాణను ఆత్మహత్యల తెలంగాణగా చేశారు

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
ఏడాది పాలనలోనే ఆకలిచావులు, ఆత్మహత్యల రాష్ట్రంగా తెలంగాణను కాంగ్రెస్ మార్చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. పదేళ్ల పాలనతో తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిలబెడితే దాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. ఏడాదిలోనే అన్నపూర్ణ తెలంగాణను ఆత్మహత్యల తెలంగాణ మార్చేశారని కెటిఆర్ ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ రంగంపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టారని, కాంగ్రెస్ దెబ్బకు వారు విలవిల్లాడుతున్నారని ఆరోపించారు. పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక, తెచ్చిన అప్పులు చెల్లించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
03-02-2025


## ఎడపల్లిలో చలో హైదరాబాద్ గోడ ప్రతుల ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 7న తేదీన హైదరాబాద్ లో నిర్వహించే లక్షల డప్పులు వేల గొంతుకల సాంస్కృతిక మహా ప్రదర్శన గోడ ప్రతులను ఎడపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేస్తే విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తామని, ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొంతమంది మాల స్వార్థపరుల ఒత్తిడికి వర్గీకరణ అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి చావు డప్పు కొడతామని లసింగారి భూమయ్య పేర్కొన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని అన్నారు. సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహిళ సంఘం జాతీయ నాయకురాలు యమునా, జిల్లా సుధ, సావిత్రి మాదిగ, ఒడ్డిగారి గంగామణి మాదిగ, పిల్లనా గోయిల రమేష్, గంగాధర్ పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ కర్నాటి యాదగిరి

### సిపిఐ(ఎమ్మేల్ )ప్రజాపంథా రాష్ట్ర నాయకులు కామ్రేడ్ యాదగిరికి విప్లవ జోహార్లు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపందా ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసిన కామ్రేడ్ యాదగిరి అంత్యక్రియలు జరిగాయి. ముందుగా పార్టీ కార్యాలయం ఎన్ఆర్ భవన్ కోటగల్లి వద్ద పార్టీ శ్రేణులు, వివిధ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు కామ్రేడ్ కేజీ రామచంద్రరావు, కామ్రేడ్ కే. రమ మాట్లాడుతూ. మాస్ లైన్ (ప్రజాపంథా) సీనియర్ నాయకుడు, 40 సంవత్సరాల పాటు రాష్ట్ర కమిటీ సభ్యులుగా, నిజామాబాద్ జిల్లా కార్య దర్శిగా పనిచేసిన కామ్రేడ్ కర్నాటి యాదగిరి మరణించడం పార్టీకే కాకుండా పీడిత ప్రజలకు తీరని లోటన్నారు. అత్యంత త్యాగపూరిత జీవిత ఆయన దన్నారు. 1969 లో సాంఘిక సంక్షేమ శాఖలో ఎల్డీసీ గా ఉ ద్యోగం చేస్తూ కామ్రేడ్ డీవీ కృష్ణ, దాసు స్ఫూర్తితో ఉ ద్యోగానికి రాజీనామా చేసి పార్టీ బాధ్యతలను స్వీకరించా రన్నారు. అనేక నిర్బంధాలను, ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితాన్ని ఎదుర్కొన్నారన్నారు. కామ్రేడ్ యాదగిరి గారి కళ్ళను లయన్స్ క్లబ్ వారికి అందించడం, శరీరాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం, నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అప్పగించడం అత్యంత ఆదర్శనీయమన్నారు. కామ్రేడ్ కర్నాటి యాదగిరికి మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కమిటీ విప్లవజోహార్లు అర్పిస్తున్నదన్నారు. కామ్రేడ్ యాదగిరన్న కుటుంబ సభ్యులకు, సహచర కామ్రేడ్ లకు సంతాపాన్ని, సానుభూతిని తెలియచేస్తున్నామన్నారు. కామ్రేడ్ యాదగిరికి నివాళి అర్పించడం అంటే, ఆయన నమ్మిన విప్లవ, ప్రజాపందా రాజకీయాలను ఎత్తిపట్టడ మేనన్నారు. సంతాప సందేశాల అనంతరం కామ్రేడ్ యాదగిరి ప్రభుత్వ మెడికల్ కాలేజీ వరకు విప్లవ నినాదాలతో అంతిమయాత్ర నిర్వహించారు. వైద్య విద్యార్థుల పరిశోధన కోసం కామ్రేడ్ యాదగిరి భౌతిక కాయాన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అప్పగించారు. మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర రావు, మాస్ లైన్ రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు కే. సూర్యం, వి. ప్రభాకర్, ఎం. హన్మేశ్, న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, ప్రొఫెసర్ లింబాద్రి, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ సూరి, నర్రా రామారావు, కోటపాటి నరసింహా నాయుడు, వేణుగోపాల్, కాకతీయ రజనీకాంత్, ఏఎస్ పోశెట్టి, భక్తవత్సలం, మీసాల సుధాకర్, సాంబన్న, మాస్ లైన్ పార్టీ ప్రజాసంఘాలు నరేందర్, రామకృష్ణ వెంకన్న, దేవరాం, రాజేశ్వర్, సుధాకర్, సాయన్న గంగన్న, ముత్తెన్న, మల్లేష్, సురేష్, కిషన్, మురళి, రమేష్, సత్తెక్క, కామ్రేడ్ యాదగిరి కుటుంబ సభ్యులు సుధారాణి, సంధ్యారాణి, భాస్కర స్వామి, శివరాజు, రవీందర్, రాధ, వివిధ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఆర్థిక సమస్యలతోపాటు ఆరోగ్య సమస్యలు ఎక్కువవడంతో తీవ్ర మనస్థాపనికి గురై ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో ఓవ్యక్తి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన శనివారం చోటు చేసుకోగా, తీవ్ర గాయలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వడ్డేపల్లి గ్రామానికి చెందిన కోలా దేవిసింగ్ 30కు భార్య కుమారుడు ఉన్నారు వారి ఆరోగ్యంతో పాటు దేవిసింగ్ ఆరోగ్యం కూడా బాగాలేక దాంతో పాటు ఆర్థిక పరిస్థితులు కూడా బాగాలేక పోవడంతో తీవ్ర మనస్థాపన గురై శుక్రవారం రాత్రి ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానికులు గమనించి హుటాహుటిన నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందించారు చికిత్స పొందుతూ ఆదివారం మృత్యువాత పడ్డాడు. మృతుని అన్న కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అశోక్ సాగర్‌లో వసంత పంచమి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



వసంత పంచమి సందర్భంగా ఆదివారం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులోని అశోక్ సాగర్ చెరువులో గల సరస్వతీ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు అశోక్ సాగర్ బోటింగ్ సభ్యులు ఆదివారం సరస్వతీ విగ్రహానికి అభిషేకం నిర్వహించి పూలమాలలతో అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రాజ్, దశరథ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విధుల్లో చేరిన ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అనారోగ్య సమస్యలతో దీర్ఘకాలిక సెలవులపై వెళ్లిన ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి ఆదివారం తిరిగి విధుల్లో చేరారు. ఈమేరకు స్టేషన్లో బాధ్యతలు తీసుకున్నారు. అనారోగ్య సమస్యలతో చిన్నపాటి శస్త్ర చికిత్స జరగడంవల్ల వల్ల వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో తాను సుమారు15 రోజుల పాటు విశ్రాంతి తీసు కున్నట్లు ఆయన తెలిపారు. ఆరోగ్యం మెరు గవటం వల్ల వైద్యుల సూచనమేరకు విధుల్లో చేరినట్లు ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు.

## ఎడపల్లిలో నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో ఆదివారం నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు భూమి పూజ చేశారు. గ్రామ మాజీ జడ్పిటిసి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రజితాయాదవ్ పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు పోలమల్కా రెడ్డి, జనగాం మోహన్ రెడ్డి, బంజకామప్ప, ఆత్మల శ్రీనివాస్, బొబ్బిలి శ్రీనివాస్, ఎల్లయ్య యాదవ్, ఆనంద్ రెడ్డి, జక్కల్లి నాగేష్, గెంటె పెద్ద మల్కన, కట్కం సుధాకర్ రవీందర్ రెడ్డి, ఊరడి దేవిదాస్, గ్రామపు రోహితులుమహేష్ జోషీ తదితరులున్నారు.

## ఎడపల్లి ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఆదివారం ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య ఆధ్వర్యంలో ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా ఎర్రోళ్ల మారుతిని, ఉపాధ్యక్షులుగా పోతనపల్లి ప్రకాష్, ఎర్రోళ్ల పోశెట్టిని, ప్రధాన కార్యదర్శులుగా పెరవల్లి నాగ భూషణ్, తాడెం అబ్బయ్యలను, కోశాధికారిగా కాశిగొల్ల మల్లయ్యను, సహాయ కార్యదర్శిలుగా కొంద్ర పాండు, పిల్లనాగోయి సాయికుమార్లు, ప్రచార కార్యదర్శిగా బెక్యం భాస్కర్ లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య, మహిళ సంఘం జాతీయ నాయకురాలు యమున, జిల్లా నాయకురాలు సుధ, సావిత్రి మాదిగ, ఒడ్డిగారి గంగామణి మాదిగ, పిల్లనాగోయిల రమేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు..

# బడ్జెట్ పై కాంగ్రెస్ నాయకులు మతిలేని మాటలు

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు మతి లేకుండా మాట్లాడుతున్నారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 2047 నాటికీ వికసిత్ భారత్ కల సాకారానికి ముందడుగే ఈ బడ్జెట్ అన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం, పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అన్ని రాష్ట్రాల మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా బడ్జెట్ ను రూపొందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా మధ్యతరగతి ఉద్యోగులకు ఊరట కలిగించే విధంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మధ్యతరగతి ఉద్యోగులకు వ్యక్తిగత పన్ను చెల్లింపులో 12.75 లక్షల వరకు మినహాయింపు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. పరిశ్రమల అభివృద్ధి విషయంలో సూక్ష్మ, చిన్న తరహా, పరిశ్రమల ద్వారా మహిళ సాధికారాతకు ప్రస్తుతంకోటికి పైగా ఎమ్మెస్ ఎం ఈ ల ద్వారా 7.5 కోట్ల మందికి పైగ ఉపాధి పొందుతున్నారు. వచ్చే ఐదు ఏళ్లలో 1.5 లక్షల కోట్లకు పైగ రుణ సహాయం అందనుందన్నారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల పరిమితి ఐదు కోట్ల నుంచి పది కోట్లకు పెంచడం జరిగిందన్నారు. స్టార్టప్ లకు పది కోట్ల నుంచి ఇరవై కోట్లకు పరిమితి పెంచడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమంలో కేంద్ర ప్రభుత్వం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా తక్కువ వడ్డీకె ఇచ్చే రుణ సదుపాయం 3 లక్షల నుంచి 5 లక్షల వరకు పెంచడం జరిగిందని దీని ద్వారా 7.7 కోట్ల రైతులకు లబ్ధి చేకూరానున్నట్లు తెలిపారు. పత్తి ఉత్పత్తిని పెంచడానికి ప్రత్యేక మిషన్ ఏర్పాటుతో పాటు చిరు ధాన్యల స్వయం సమృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇకపోతే విద్య, వైద్యం పై ఫోకస్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో 50 వేల అటల్ లాబ్స్ ఏర్పాటు చేయడంతో పాటు విద్య రుణాలు తీసుకున్న వారికీ 10 లక్షల వరకు టీసీఎస్ (టాక్స్ కలెక్షన్ ఎట్ సోర్స్) ను తొలగించిందన్నారు. వైద్య రంగంలో రాబోయే 5 ఏళ్లలో 75 వేల మెడికల్ సీట్ల అందుబాటులో తీసుకొస్తాం అన్నారు, దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో క్యాన్సర్ చికిత్సకు డేకేర్ కేంద్రాలను ఏర్పాటుకు కేంద్రం పునుకుందన్నారు. చేతివృత్తుల రంగాలకు చేయూత.. బొమ్మల తయారీ రంగాన్ని ప్రోత్సాహిస్తూ నైపుణ్యం కలిగిన బొమ్మల తయారీ పెంపొందిస్తూ ప్రపంచంలో అతిపెద్ద బొమ్మల తయారీ దేశాంగా తయారు చేసే లక్ష్యం దిశగా అడుగులు వేస్తుందన్నారు. చెప్పుల తయారీకి సంబంధించి యంత్రాలు, తోళ్ల రహిత చెప్పుల తయారీకి చర్యలు తీసుకోవడం ద్వారా 22 లక్షల మంది ఉపాధి పొందే అవకాశం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఒక కోటి గిగ్ వర్కర్లకు ఆరోగ్య భీమా వర్తించేల పథకం తీసుకురావడం జరిగిందన్నారు. అన్ని రాష్ట్రాల మౌలిక సదుపాయాలకు లక్షన్నర కోట్లు వడ్డీ రహిత రుణాలు అందించనున్నాం అన్నారు. కాంగ్రెస్ నాయకులు కేంద్రాన్ని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకొని వారు మతిలేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజల గుండెల్లో నిలిచిపోయేల ఉందన్నారు. అది జిర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు విషం చీమ్ముతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి కమీషన్లకు ఎగపడి దోచుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇస్తది కాని దోచుకోవడానికి, దాచుకోవడానికి నిధులు ఇవ్వదు అని ఏద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు నాగరాజు, బీజేపీ నాయకులు మల్లేష్ గుప్తా, నాయకులు ఆనంద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## 7న ఛలో హైదరాబాద్

- వేల గొంతులు, లక్షల డప్పులు, మహా సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చెయాలి
- మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్
- మాదిగ ఉద్యోగుల సంఘము నిజామాబాదు ఆధ్వర్యంలో గోడ ప్రతులు ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు జిల్లా కేంద్రంలో వేల గొంతులు లక్షల డప్పులు గోడ పత్రాలు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలమల సురేష్ మాదిగ మాట్లాడుతూ ఈనెల 7న జరిగే వేల గొంతులు లక్షల డప్పులు మహా ప్రదర్శనను నిజామాబాదు జిల్లా కేంద్రం నుంచి వేలాదిగా డప్పులుతో బయలుదేరి విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి గోడ పత్రిక జిల్లాలో ఉన్న ప్రతి గ్రామానికి చేరాలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రతి మాదిగఉద్యోగి ఇంటికి కరపత్రం చేరేలా చూడాలని, ప్రతి మాదిగ ఉద్యోగి లక్ష డబ్బులు వేల గొంతుల సభకు డప్పుతో బయలుదేరాలని పిలుపునిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్, జిల్లా కన్వినర్ మారుతీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సీనియర్ నాయకులు మహేష్ కుమార్, సిద్దిరాములు, గంగాధర్, సాయిలు, సీతయ్య, రాములు, సహాదేవ్, సాయి, భూషణ్, శ్రీనివాస్, సూరజ్, నాయకులు రొడ్డ ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాన్కంపేట్‌లో స్వయంభూ లింగేశ్వర ఆలయ నిర్మాణానికి భూమిపూజ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులోని అశోక్ సాగర్ వద్ద స్వయంభూ వెలసిన లింగేశ్వర, నంది విగ్రహాల వద్ద ఆలయ నిర్మాణానికి నేడు భూమిపూజ నిర్వహించనున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ ఉప్పు సురేష్, సభ్యులు తెలిపారు. గ్రామస్తులు, పెద్దల సహకారంతో వైభవోపేతమైన ఆలయ నిర్మాణానికి వసంత పంచమి రోజున ఉదయం భూమి పూజ నిర్వహించడం జరుగుతుందని దీనికి గ్రామస్తులు, మహిళలు, పెద్దలు శివభక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఉప్పు సురేష్ కోరారు.

## క్రీడల్లో ప్రాతినిధ్యాలకే ప్రాధాన్యత నివ్వాలి

### ఆర్మూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్






ప్రతి ఒక్కరూ క్రీడలలో ప్రాతినిధ్యం వహించేందుకు ప్రాధాన్యత నివ్వాలని ఆర్మూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ నెల 2, 3 తేదీలలో ఆర్మూర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ మినీ స్టేడియం క్రీడా మైదానంలో 11వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ మహిళల సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో తప్పనిసరి పాల్గొనాలని, క్రీడల్లో పాల్గొనడం వలన సామాజిక అభివృద్ధితోపాటు మంచి నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, మంచి నిర్ణయాలు తీసుకొని జీవితంలో అనుకున్నది సాధించడానికి మనోధైర్యాన్ని ఇస్తాయన్నారు. అనంతరం రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో వివిధ జిల్లాల 20 మహిళల జట్లు 320 మంది క్రీడాకారులు 100 మంది అఫీషియల్స్ పాల్గొన్నారని తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ టోర్నమెంట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ఫిబ్రవరి 22 నుంచి మహారాష్ట్ర లోని నాగపూర్ జిల్లాలో జరిగే జాతీయ పోటీలకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి కే. శోభన్ బాబు, ఆర్మూర్ మండల విద్యాధికారి రాజా గంగారం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుప్పాల లక్ష్మీ నరసయ్య, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, రోటరీ ఆర్మూర్ అధ్యక్షుడు రజినిష్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా బేస్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు కోపూరి సంగీత్ రావు, జిల్లా సంయుక్త కార్యదర్శిలు మర్కంటి సుజాత, చిప్ప నవీన్, బానోత్ విట్టల్, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, మెదక్ జిల్లా కార్యదర్శి శ్యాం సుందర్ శర్మ, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి గంగాధర్, వివిధ జిల్లాల కార్యదర్శులు, కోచ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
03-02-2025
3

# లక్షల డప్పులు వేల గొంతులు మహాసభను విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిది
. (పోతరాజు వెంకన్న)




ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా మంద కృష్ణ మాదిగ ఆదేశాను సారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మండల అధ్యక్షులు కొండగడుపుల శ్రీనివాస్ గారి అధ్యక్షతన ప్రతి పల్లె నుండి రాజధాని హైదరాబాద్ వరకు లక్షలాది డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో సెంటర్లో మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి,బాబు జగ్జీవన్ రావుకు పూల మాల అలంకరణ చేసి నివాళులర్పించి డప్పుల దరువుతో భారీ ర్యాలీ నిర్వహించి ఏబిసిడి వర్గీకరణ ఆవశ్యకతను తెలియజేశారు. అదేవిధంగా లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ కళామండలి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ గారు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా జరుగుతున్నది న్యాయ మైన పోరాటమని గౌరవ ధర్మసనం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను గౌరవించి మాల సోదరులు కలిసి రావాలని, ప్రభుత్వం కాలయాపన చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో వెంటనే ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు పోలేపాక వీరమల్లు గారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తారీఖున జరిగే ఈ యొక్క సంస్కృతిక ప్రదర్శనకు పల్లె పల్లె నుండి ప్రతి మాదిగ డప్పు సంకకు వేసుకొని హైదరాబాదుకు తరలిరావాలని పిలుపు నిచ్చారు. మాదిగ ఉద్యోగ సంఘం జిల్లా అధికార ప్రతినిధి మల్లెపాక రవీందర్ గారు మాట్లాడుతూ ఈ ధర్మ బద్ధమైన పోరాటానికి యావత్ సమాజం అండగా నిలబడిందని 58 కులాలు ఒక్కటై డప్పుల దరువుతో దండోరా దరువు వేసి ఏబిసిడి సాధించాలని కోరారు. మాకు సహ కరించిన అన్ని కులాలకి ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మల్లెపాక సాయిబాబు, పోలేపాక అంజయ్య, కోటేష్, మల్లెపాక సుధాకర్, బొంకూరు జలంధర్, కత్తుల నరేష్, కొండగడుపుల నవీన్, కొండ గడుపుల వెంకటేష్, తడకమల్ల సురేష్, బొంకూరి నవీన్, దంతాలపల్లి మనోజ్, పురుషోత్తం, గురవయ్య, వెంకన్న, ఎర్ర రమేష్, సురేందర్, వెంపటి రమేష్, పోలేపాక రవి, గడ్డం ఉమాశివ, గుడిపాటి కిరణ్, డప్పు విజయ్, ఉద్యమ సహచరులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ రూరల్ ఎస్సైపై అదనపు భారం..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ డివిజన్ పరిధిలో రెంజల్ మండలంలో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న సాయన్న సెలవుపై వెళ్లడంతో బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో బోధన్ మండల పరిధిలో 26 గ్రామాలు ఉన్నాయి. ఎప్పుడు ఏదో ఒక సమస్యలతో ప్రజలు స్టేషన్ కు వస్తూనే ఉంటారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఎస్సై మచ్చేందర్ రెడ్డి బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ లో పూర్తిస్థాయిలో సమయం కేటాయించక పోవడంతో స్టేషన్ కు వచ్చే బాధితులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రెంజల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై ను త్వరగా నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

# బసవేశ్వర విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న బసవేశ్వర విగ్రహ ఏర్పాటుకు ఆదివారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, ఎజాజ్ ,నార్ల సూరి, గ్రామ పెద్దలు ఉద్దెర హనుమాన్లు, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ సర్పంచ్ ఉద్దెర గంగప్ప సేవలు అభినందనీయం

## ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో స్వర్గీయ మాజీ సర్పంచ్ ఉద్దెర గంగప్ప స్మారకర్థంగా వారి మనవాళ్లు వుద్దెర ఆనంద్ కుమార్, వినయ్ కుమార్, రాజ్ కుమార్, అర్జున్ ,మండల స్థాయి కబడ్డీ ,గ్రామ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వంచారు. ఫిబ్రవరి 1 నుండి 2 రోజులు నిర్వహించిన టోర్నమెంట్‌లో ముఖ్య అతిధి గా ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు విచ్చేసి ఇరు జట్లు చేసుకొని అట ప్రారంభించారు. అనంతరం విన్నర్‌గా నిలిచిన తాడ్కోల్ జట్టుకు రూ.5000లు, రన్నర్‌గా నిలిచిన బాన్సువాడ జట్లకు రూ.3000లు ట్రోఫీ లు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ కళావతి,



హాన్మండ్లు యువజన నాయకులు రాజ్ కుమార్ ,అర్జున్, పర మేశ్వర్‌లు జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం క్రీడలను దగ్గరుండి విజయవంతం చేసిన యువకులు వస్సియోద్దిన్,తజమ్ముల్, ఘనీ,సతీష్, కొడార్ల అనిల్, బోయిని సంపత్ ,మల్లుగారి సాయిలు లను జ్ఞాపకలను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ సర్పంచ్ గంగప్ప సేవలు చిరస్మరనియం అని సుదీర్ఘ కాలం పాటు ఆయన గ్రామానికి సర్పంచ్ పనిచేసి అందరి మన్ననలు పొందారనీ కొనియాడారు. ఈ కాలంలో ఒకసారి పదవి చేస్తే మరోసారి చేసే అవకాశం దక్కడం చాలా కష్టమనీ అటువంటి ఎన్నో ఒడి దుడుకులు ఎదుర్కొని గ్రామానికి సేవ చేసే నాయకులు చాలా అరుదుగా ఉంటారని అన్నారు. ఆయన స్వర్గస్తులైన వారి జ్ఞాపకాలను వారి మనవళ్ళు అయన పేరిట ప్రతి ఏడు క్రీడలు నిర్వహించడం అభినందనీమన్నారు. వచ్చే సంవత్సరం మా వంతు సహకారం అందించి మరింత విజయ వంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మెన్ కృష్ణారెడ్డి, ఖలెక్,ఏజాస్,సురేష్,రోహిత్,మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి ,దేవరం నారాయణ రెడ్డి,హన్మజి పెట్ సాయిలు, డైరెక్టర్ బండి సాయిలు,మద్దెల చెరువు సాయిలు ,చిక్క అశోక్,పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్టలో పాల్గొన్న వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

## రూ.2,18,000ల విరాళం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి పాల్గోన్నారు. ఆలయ నిర్మాణంలో భాగగా తనవంతుగా రెండు లక్షల 18 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. అయ్యప్ప స్వామి యొక్క మూల విరాట్ స్పర్శ దర్శనం చేసుకున్నారు. అనంతరం వేద పండితుల సమక్షంలో ఆలయ ప్రధాన అర్చకులు శాలువాతో సన్మానించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వర్గీకరణ పై సిఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలి

## 7 న లక్ష డప్పులు వేయి గొంతులతో హైదరాబాద్ దద్దరిల్లాలి..

### మంథని సామ్యెల్ మాదిగ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేకుంటే మాదిగ ల ఆగ్రహం చవిచూడాల్సి వస్తుందని గుర్తు చేస్తున్నాం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఎవరి దయా దాక్షిణ్యాలవల్ల రాలేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితం అని గుర్తు చేస్తున్నాం. సాధించిన ఫలితాన్ని అమలు చేయాలనే డిమాండ్ తో ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో జరిగే లక్షడప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ గ్రామాన మాదిగ లు మాదిగల్లోని అన్ని విభాగాల శ్రేణులు సంకన డప్పుల తో హైదరాబాద్ చేరుకోవాలని అందుకు ఇప్పటి నుండే సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం.

బాన్సువాడ లో ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో జరిగేలక్షడప్పులు వేల గొంతులు కార్యక్రమ పోస్టర్ లను అవిష్కరించడంజరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గరుగళ్ల బాలరాజ్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మెక్కా సాయి ,దొబ్బల గంగాధర్, గణేష్ ,మూచి రాజు, సాయిలు ,విట్టల్, పోచరా, అంబిలిపూర్ రాజు, గంగారాం, డాకయ్య ,సాయిలు, మోహన్, మైలారం హనుమాన్లు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించిన చిన్ననాటి స్నేహితులు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి పట్టణానికి చెందిన ఎస్కే జరీనా మాతో చదివిన మిత్రురాలు ఆమె భర్త కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆర్థిక భారం మోయలేక వారి స్నేహితులకు. ఈ విషయం తెలియపరచడంతో మేము సైతం అంటూ తుంగతుర్తి మండలానికి చెందిన వారి చిరకాల స్నేహితులు ఆర్థిక సహాయాన్ని ఎస్కే జరీనా కుటుంబ సభ్యులకు 21.500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించామని చిరకాల స్నేహితులు వారి కుటుంబానికి అందువడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ అంబేద్కర్, కె సుభద్ర,ఎస్కే జానీమియా ఎస్కే యాకూబ్,బి గిరి,కే గణేష్,మా తోటి స్నేహితులు పాల్గొన్నారు.

# తెలంగాణ కేసరి దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

## మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ సర్పంచ్ సికిలమెట్ల



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపురం ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, పార్టీ రాష్ట్ర నాయకులు రాచకొండ రవి, కొండగిరి గౌడ్, బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి గుండుమల్ల సతీష్ కుమార్, మండల నాయకులు పాశం కృష్ణ యాదవ్, రాచకొండ గిరి, డాక్టర్ ఎర్రోళ్ల లింగస్వామి, పాశం రాము యాదవ్, సికిలమెట్ల ప్రభాకర్, చిలువేరు శంకర్, బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ గౌడ్, బంగారు వెంకటేష్, నవీను తదితరులు పాల్గొన్నారు.

# 7న నిర్వహించే ఎంఆర్పిఎస్ సాంస్కృతిక బహిరంగ సభను విజయవంతం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో ఎస్సీ వర్గీకరణ అమలు కొరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ సాంస్కృతిక ప్రదర్శన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో సన్నాహక రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7 ఉదయం 8 గంటల లోపు బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని, అక్కడ అంబేద్కర్ చుట్టూ డప్పుల దరువు చేపట్టి, అంబేద్కర్ విగ్రహానికి దండ వేసి, అక్కడనుండి బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వరకు డప్పుల దరువు, డీజే పాటలతో భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడి నుండి హైదరాబాద్కు బయలుదేరి వెళ్లేటట్టు ప్రణాళికను సిద్ధం చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల, గ్రామాల వాహనాలు, చేరుకొని ఇక్కడి నుండి భారీ ర్యాలీ ప్రదర్శనతో హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లనున్నట్లు వారు తెలిపారు. మాదిగ ,మాదిగ జాతి ఉపకులాల పెద్దల సమక్షంలో ఐక్యమత్యంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. మాదిగ, మాదిగ జాతి ఉపకులాల ప్రతినిధులు ప్రతి ఒక్కరు తప్పకుండా ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుల భారీ సాంస్కృతిక ప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ, మాదిగ జాతి ఉప కులాల పెద్దలు ఎర్రవటి పోచీరం, మోచి గణేష్, అంబిలిపూర్ రాజు, ఎడ్ల గంగారాం, తూర్పాటి అంజయ్య, బాజా లాలూ, చిత్తారి సిద్ధప్ప, టేకుర్ల సాయిలు, దొబ్బల గంగాధర్, మురగళ్ల సాయిలు, కాశీరాం,హనుమల్లు పాల్గొన్నారు.

# తెలుగుదేశం నాయకుల పరామర్శలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం సీతంపేట గ్రామ టీడీపీ నాయకులు ఆళ్ల వెంకట్రావు చౌదరి ఇటీవల మరణించిన నేపథ్యంలో వారి కుటుంబాన్ని,గ్రామ టీడీపీ మాజీ అధ్యక్షులు మేడ త్రివేణు కుమార్ అనారోగ్యం పరిస్థితులు దృష్ట్యా వారి కుటుంబన్ని కూడా పరామర్శించిన మధిర నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వాసిరెడ్డి రామనాదం,మధిర మండలం అధ్యక్షులు పుల్లయ్య, హన్మంతు రావు, బిఆర్ఎస్ మండల నాయకులు ఆళ్ల పానకాల రావు,పెద్దలు కాటమనేని పుల్లయ్య,బయ్యాన వెంకయ్య,ఆళ్ల మాధవరావు,బయ్యాన రాము,టీడీపీ యువజన కప్పల బాబు పాల్గొన్నారు.

# చోరికి గురైన బైక్ రికవరీ

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం




నాగారం గ్రామంలో దొంగతనం చేయ బడిన బైకుని అట్టి దొంగతనం సూర్యాపేట గ్రామస్తులు అబ్బ గాని శ్రీమాన్ 20తండ్రి నాగరాజు వృత్తికూలీ నివాసము తాళ్ళగడ్డ సూర్యాపేట అను వ్యక్తిని పట్టుబడి చేసి అతని నుండి నాగారం గ్రామస్తుడైన ఓర్సు అశోక్ తండ్రి వెంకన్న యొక్క రాయల్ ఎన్ఫీల్డ్ బైకును రికవరీ చేసి నేరస్తుని కోర్టు యందు హాజరు పరచి రిమాండ్ కి పంపించామని నాగారం ఎస్సై ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ శేఖర్ తదితరులు వున్నారు.

# లక్ష డప్పుల సాంస్కృతిక మహాప్రదర్శనకు వాల్ పోస్టర్లు, కరపత్రాలు రిలీజ్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల ఎంఆర్పిఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు గ్రామంలో ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాద్ నగరంలో జరిగే వేయి గొంతులు లక్ష డప్పుల సాంస్కృతిక మహాప్రదర్శనకు వాల్ పోస్టర్లు కరపత్రాలు రిలీజ్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్రమాదిగ, ఎం ఎస్ పి మండల ఉపాధ్యక్షులు కొమ్ము జాన్ రాజ్ మాదిగ,మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగ,ఎంఎస్పి మండల అధికార ప్రతినిధి జొన్నలగడ్డ పుల్లారావు మాదిగ ,గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
03-02-2025


# ఢిల్లీ, బీహార్ ఎన్నికల మేనిఫెస్టోను తలపిస్తున్న కేంద్ర బడ్జెట్

- మరోమారు దేశ ప్రజలను మభ్య పెట్టేందుకే అంకెల గ్యాలడీ
- తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసమే రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు.
- దేశ జిడిపిలో ఐదు శాతం బాట తెలంగాణ రాష్ట్రానిదే
- తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను అమలు చేయని కేంద్ర ప్రభుత్వం
- భువనగిరి ఎంపీ చామల కామెంట్స్




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

పార్లమెంట్లో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్, ఢిల్లీ, బీహార్ ఎన్నికల మేనిఫెస్టోను తలపిస్తుందని భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక హెూటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఢిల్లీ, బీహార్ రాష్ట్రాలలో జరగబోయే ఎన్నికల్లో మళ్ళీ విజయం సాధించడానికి ఎన్నికల మేనిఫెస్టో లాంటి బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు మిగతా రాష్ట్రాలకు కేటాయించాల్సిన నిధులు గుర్తు రాలేదా అని ఆయన ప్రశ్నించారు. దేశ ప్రజలకు మరో మారు మభ్య పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అంకెల గ్యారడీనీ తలపించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఆయన నిశితంగా విమర్శించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామ తెలంగాణ గురించి ఒక్క నిమిషం ప్రస్తావించ లేదని ఎంపీ గుర్తు చేశారు.దేశ జిడిపిలో తెలంగాణ నుండి 5శాతం టాక్స్ రూపంలో నిధులు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, మరి బడ్జెట్లో తెలంగాణ వాట సూచించకుండనే ప్రవేశ పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసమే రేవంత్ రెడ్డి 28 సార్లు ఢిల్లీ పర్యటనలో నిధులు కేటాయింపుల కోసం కేంద్ర క్యాబినెట్ మంత్రులతో కలిసి విన్నపాలను అందజేయడం జరిగిందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి గత పది సంవత్సరాలుగా జరుగుతున్న అనాయ్యలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో సవతి ప్రేమ చూపెట్టిందని,నేటి నుండి పార్లమెంట్లో బడ్జెట్ పై జరగబోయే చర్చల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వివిధ రాజకీయ పార్టీలతో పాటు బిజెపి ఎంపీలు గళం విప్పి నిధులను రాబట్టుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన గుర్తు చేశారు. విమానాశ్రయాలలో ప్రయాణించే ప్రయాణికులు టికెట్లపై కేంద్ర ప్రభుత్వ నియంత్రణ లేనప్పుడు ఉడాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్మిస్తున్న విమానాశ్రయాలు ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు,ఎందుకని ఆయన కేంద్ర ప్రభుత్వంతో ప్రశ్నించారు. నీళ్ళు, నిధులు, నియామకాలు కావాలంటు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు న్యాయబద్ధంగా కేంద్ర ప్రభుత్వం 2014 విభజన హామీల కింద ఇవ్వాల్సిన నిధులను ఇప్పటివరకు కేటాయించడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. మ్యాచింగ్ గ్రాంట్స్ లో భాగంగా 40 శాతం తెలంగాణ ప్రభుత్వం చెల్లిస్తుందని, అందుకుగాను కేంద్రం ప్రభుత్వం 60 శాతం ఇవ్వాల్సిన వాటా ఇవ్వటం లేదని చామల ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ మున్సిపాలిటీలకు ఎలాంటి నిధులను మంజూరు చేయడం లేదని భువనగిరి ఎంపీ చామల నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని రాజకీయాల కతీతంగా అన్ని పార్టీలు విమర్శిస్తుంటే బిజెపి చెందిన కేంద్ర సహాయ మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు బ్రహ్మాండమైన బడ్జెట్ అని ఎలా చెప్పగలుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయానికి చూడలేని కళ్ళున్న కబోధులని ఆయన విమర్శించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల మేరకు రైతు రుణమాఫీ చేశామని ఇంకా కూడా ప్రజలకు అన్ని విధాల ప్రయోజనాలు చేకూర్చేందుకు కృషి చేస్తున్నామని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రాన్ని మోడల్ గా తీర్చిదిద్దినప్పుడు దేశంలోని అన్ని రాష్ట్రాలకు సమానంగా అభివృద్ధి పరుచుకునేందుకు బడ్జెట్లో కేటాయింపులు సమానంగా ఉండాలని ఆయన హితవు పలికారు. మూసి ప్రక్షాళన కోసం నిధులు కేటాయించమని కేంద్ర ప్రభుత్వంతో కోరితే ఇంతవరకు స్పందించకపోవడం శోచనీయమని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలంటూ టీపీసీసీ అధ్యక్షులకు వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకుని ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో వినతి పత్రాన్ని అందజేశారు.సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన అనంతరం దేశంలోని ప్రధానిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ కోసం కమిషన్ వేసిన విషయం తెలిసిందేనని ఆయన అన్నారు. మాదిగల న్యాయమైన కోరికను నెరవేర్చాలని ఆయన టీపీసీసీ అధ్యక్షులతో కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, మాజీ కౌన్సిలర్లు ఈరపాక నరసింహ, పడిగల ప్రదీప్, కొల్లూరి రాజు, గ్యాస్ చిన్న, దర్గాయి దేవేందర్,డాకూరి ప్రకాష్, నాయకులు మజహర్ తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్ డివిజన్లో విస్తృతంగా పర్యటించిన ఇంచార్జి బండి రమేష్..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ ఆదివారం నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్ డివిజన్లో విస్తృతంగా పర్యటించారు స్మశాన వాటికను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. హౌసింగ్ బోర్డ్ అధికారులు ఈ స్థలం తమదంటూ ప్రహరీ గోడ నిర్మించారు. అయితే దీనిపై స్థానికులు కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని రమేష్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక రాజీవ్ గాంధీ నగర్ లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఓ చోట నాలా చాలా ఇరుకుగా ఉండి నీటి ప్రవాహానికి అడ్డంకి మారింది దీనిపై స్థానికులు రమేష్ కి ఫిర్యాదు చేయడంతో వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా నాలాని విస్తరించాల్సిందిగా సూచించారు. ఇక్కడ ఆయన స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంప్‌ను సందర్శించిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు..




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ హెూలిస్టిక్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కమల ప్రసన్న నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన మెడికల్ క్యాంప్ లో కాలనీ వాసులతో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ హోలిస్టిక్ హాస్పిటల్ సంస్థలను ప్రశంసిస్తూ నిరుపేద ప్రజల ఆరోగ్యం మెరుగుపడే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని కోరారు. ఈ మెడికల్ క్యాంప్ లో కార్డియాలజీ 2డికో , ఈసీజీ, ఐ చెకప్,డెంటల్ చెక్ అప్ ,జనరల్ చెకప్ నిర్వహిస్తున్నారు కనుక ప్రజలందరూ ఈ సేవలను వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శేఖర్, అస్సోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# యువత అన్ని రంగాల్లో వికాసం సాధించాలి

- బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి



**వర్ధన్నపేట,02ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**
యువత అన్ని రంగాల్లో వికాసం సాధించినప్పుడే సంపూర్ణంగా వ్యక్తిత్వ వికాసం సాధించినట్టని బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ నగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వర్ధన్నపేట రెడ్డిపాలెంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరై, క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసంలో మూడు ప్రధానమైన అంశాలుంటాయని, మనోవికాసం, శారీరక వికాసం, ఆధ్యాత్మిక వికాసం అని తెలిపారు. నాడు స్వామి వివేకానంద ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న 100 మంది యువత చాలు దేశ భవిష్యత్తును మార్చటానికి అని అన్నారు. అంత గొప్పది యువశక్తి అని తెలిపారు.



ప్రస్తుత టెక్నాలజీ యుగంలో యువత ఆన్లైన్ గేమ్ లకు, సెల్ ఫోన్ లకు, సోషల్ మీడియాలకు అల వాటు పడి శారీరక క్రీడలు ఆడటం మర్చిపోతున్నారని ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమని సూచించారు. క్రీడా మైదానంలో యువత సంఖ్య తగ్గినప్పుడు దేశం నిస్సత్తువలోకి నెట్టబడుతున్నట్టు సంకేతమని తెలిపారు. అత్యంత ఎక్కువ యువశక్తి గల యువ సంపన్న దేశం మనది. కాబట్టి యువత ఆరోగ్యంగా శారీరకంగా దృఢంగా మానసికోల్లాసంగా ఉన్నప్పుడే దేశం సర్వతోన్ముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, మాజీ ఐనవోలు దేవస్థాన చైర్మన్ సిలివేరు కుమారస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు పొనుగోటి చందర్ రావు, మరుపట్ల వేణు, అంబేద్కర్ నగర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తూల్ల శివ, ఐత ఎల్లయ్య, తోటకూరి శ్రీధర్, తిరుపతి సురేష్, ఆరెల్లి నాగార్జున, జనగం సృజన్, బంక సుధీర్, తాటికాయల అనిల్, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ లు బరిగల డానియల్, మునిగాల రాములు, తాటికాయల నాగరాజు, చీటూరి శ్యాంబాబు, వెంకటేష్, అనపర్తి శ్యాంబాబు, గువ్వ రాజేష్, పురుషోత్తం, దోమల నవీన్, భాస్కర్, సుమన్ గౌడ్, శివ, శివరాత్రి గణేష్, చింత మనోహర్, మారపల్లి అభిషేక్, అరూరి నరేందర్, దాసరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం..

**ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్ కేటాయింపులు..**

**గాలి బాలాజీ పిసిసి కో ఆప్షన్ సభ్యులు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కేంద్ర మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ అన్నీ వర్గాలను నిరాశ పరిచింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని, కానీ మన రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు ఇది అద్భుతం అమోఘం అంటున్నారు వారికి నిజముగా బడ్జెట్ అర్థం అయ్యిందా లేకా మోడీ మెప్పుకోసం అంటున్నారా వారి విజ్ఞతకే వదిలేస్తున్నావు. రైతులకు అందలం అన్నారు, వారికి కల్పించిన రాయితీలు ఏమి లేవు. పియమ్ ధన్ ధన్య కృషి యోజన దీనివలన రైతుకు ఏవిధమైన లాభం రైతుకు కలుగుతుంది? ఎప్పటినుంచో రైతులు అడుగుతున్న 23రకాల పంటలకు కనీస మద్దతు ధరప్రస్తావనే లేదు. కొన్ని నెలలుగా ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు, ప్రయివేట్ పెట్టుబడులలో స్థబ్దత వుంది, దీనినుండి తప్పించుకొనేందుకు ఆదాయపన్ను మార్పులు పెట్టుబడి వ్యయన్ని పెంచడానికి నిర్ణయం తీసుకున్నారు తప్ప దీనివలన సామాన్యుడికి ఒరిగింది ఏమి లేదు. 12లక్షల వరకు ఆదాయా పన్ను లేదు అంటూనే పాత స్కీం వారు ఇందులోకి మారితే పన్ను చెల్లించే విధానం పెట్టారు. బ్యాంకు లోన్ కి వెళ్లేవారు క్రొత్త స్కీం లో అర్హతనే సాధించారు. ఆర్థిక మంత్రి గారు ధరించిన చీర తోనే గ్రహించాలి ఇది బీహార్ బడ్జెట్ అని బీహార్ రాష్ట్రంలోని మీదిల ప్రాంతానికి చెందిన మధుబని కళకు చెందిన చీరను ధరించి ఆమె దేశాప్రజలకు చెప్పకనే చెప్పారు ఇది "బీహార్ బడ్జెట్ "అని ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వాలు తాము అధికారంలో లేని రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపులు చేయకపోతే కేంద్ర రాష్ట్రాల మధ్య అనేక అంతరాలు ఏర్పడి రాష్ట్రాలు కుదేలు అవుతాయాని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం కి కేంద్ర ప్రభుత్వం ప్రతిసారి చిన్న చూపు చూస్తుంది అని ఈ పద్ధతి మార్చుకోపోతే రాష్ట్రంలోని ప్రతి గడపకు పోయి కేంద్రం లోని బిజెపి ప్రభుత్వ కుట్రను తెలియచేస్తాం. ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ చెప్పినట్టు ఇది బుల్లెట్ గాయలతో వున్న వ్యక్తికి సరైన చికిత్స చేయకుండా బ్యాండ్ ఎయిడ్ తో సరిపెట్టినట్టుగా వుంది. బడ్జెట్ వల్ల ఎన్నికలు జరగనున్న రాష్ట్రం తప్ప ఎవరికీ ఆనందం లేదు.

# ఆకట్టుకున్న రూహాని కూచిపూడి అకాడమీ చిన్నారులు

**చిన్నారులను ఆశీర్వదించిన దైవజ్ఞ శర్మ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




తెలుగు వారి సంస్కృతిలో కూచిపూడి నృత్యానికి అత్యంత ప్రజాదరణ ఉందని, అంతరించిపోతున్న ఈ నృత్యకళను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు. నగరంలోని బిర్లా భాస్కర్ ఆడిటోరియంలో మేరా భారత్ మహాన్, నాలుగవ సీజన్ లో భాగంగా హైదర్ నగర్ డివిజన్ ఆదిత్య నగర్ లోని రుహని కూచిపూడి డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుహాని కూచిపూడి నృత్య అకాడమీ లోని చిన్నారులందరు తమ అద్భుతమైన నృత్య ప్రదర్శన ప్రదర్శించారని కొనియాడారు. చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిందనడంలో సందేహం లేదన్నారు. చిన్న వయసులోనే ఆ చిన్నారులు చేసిన ప్రదర్శన ఆకట్టుకోవడంతో పాటు కూచిపూడి నృత్యాన్ని భావితరాలకు అందించడానికి తమ వంతు కృషి చేయాలనే సంకల్పం కలుగుతుందనడంలో సందేహమే లేదన్నారు. చిన్న వయసులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఆయన ఆశీర్వదించారు. తెలుగు కళలను భావితరాలకు అందించడానికి కృషి చేస్తున్న చిన్నారుల తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనలో బిందు మాధవి భావన, నీలా, లిఖిత, రిధి అనే చిన్నారులు తమ కూచిపూడి నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగస్తులు ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా సేవ చేయాలి

- ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
- రాష్ట్ర మైనార్టీ సంఘం ఉద్యోగస్తులు నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సరపు క్యాలెండర్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్తులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వివరించాలని కోరారు. వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ భువనగిరి జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంచే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి జగన్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు మహమ్మద్ లాయక్ అలీ, ప్రధాన కార్యదర్శి అజయ్, హుస్సేన్, రాష్ట్ర కోఆర్డినేటర్ జమాల్ షరీఫ్, ఫరాతుల్లా బియబాని,ముజఫర్,అలీ బాబా,మిస్బావుద్దిన్, మహమ్మద్ అప్రోచ్ ఖయ్యూం, జాఫర్,సలీం , సలీంపాషా ,అక్బర్,రఫీ తదితరులు పాల్గొన్నారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 03-02-2025


# ఈసారైనా మెరుగైన బూట్లు సరఫరా అయ్యేనా..?

- నాసిరకం బూట్లతో ప్రమాదాల బారిన కార్మికులు
- సమయానికి అందని బూట్లు







టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రకృతికి విరుద్ధంగా భూగర్భంలో విధులు నిర్వహించే సింగరేణి కార్మికులకు యాజమాన్యం నాసిరకమైన బూట్లు సరఫరా చేయడంతో అవి నెల రోజులు గడవక ముందే పనికి రాకుండా పోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాసిరకం బూట్లు సరఫరా చేయడంతో ఆ బూట్లు సరిగ్గా నెల, రెండు నెలలు సైతం ఆగడంలేదని, కొద్ది రోజులకే బూట్ల బాటమ్ అరిగిపోవడం లేదా బూట్లు చినిగిపోవడం జరుగుతుంది. దానితో నాసిరకం బూట్లతో విధులు నిర్వహించలేకపోతున్నామని కార్మికులు వాపోతున్నారు. నాసిరకం బూట్లు వాడటం వలన కార్మికులు జారిపడి, గాయాల పాలైన సంఘటనలు అనేకం కలవు. రక్షణపై ఎల్లప్పుడూ దృష్టి సారించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని నినాదించే సింగరేణి యాజమాన్యం కార్మికులకు నాసిరకం బూట్లు సరఫరా చేయడంతో రక్షణపై ఉపన్యాసాలు కేవలం ప్రకటనలకే గాని ఆచరణకు కాదా అని వివక్ష కార్మిక సంఘాలు యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నాయి. కార్మికులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి నాణ్యమైన బూట్లు అందించాల్సి ఉండగా యాజమాన్యం నాణ్యత లేని నాసిరకం బూట్లు సరఫరా చేస్తూ, అవి సైతం సమయానికి సరఫరా చేయడం లేదని విమర్శలు సైతం కలవు. మామూలుగా జూన్, డిసెంబర్ నెలలో సరఫరా చేయవలసిన బూట్లు నేటికీ సరఫరా చేయలేదు. ఇవ్వాల్సిన నెలలో కాకుండా ఒక నెల ఆలస్యంగా సరఫరా చేసిన మరల సరఫరా తేదీ ఆరు నెలలు కాలేదంటూ మరలా ఇచ్చే సమయానికి బూట్లను ఇవ్వకుండా యాజమాన్యం తాత్సారం చేస్తుందనే ఆరోపణలు సైతం కార్మిక వర్గంలో కలదు. ఒక్కోసారి బూట్లతో పాటు లోపల ధరించే సాక్స్ లు అందని సందర్భాలు సైతం కలవని, దాంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కార్మికులకు అందించే డ్రిల్ రాడ్లు సైతం నాసిరకమైనవి అందజేస్తున్నారని కార్మికులు వాపోతున్నారు. ద్విచక్ర వాహనాలపై విధులకు హాజరయ్యే కార్మికులను హెల్మెట్ ధరిస్తేనే మస్టర్ అని కార్మికులను ఇబ్బంది పెట్టే యాజమాన్యం, కార్మికులకు అందించే రక్షణ పరికరాలు ఎందుకు నాణ్యమైనవి, సకాలంలో అందించడం లేదని కార్మిక వర్గం ప్రశ్నిస్తుంది. చలికాలం ముగిసినప్పటికీ ఇంతవరకు కార్మికులకు యాజమాన్యం అందించవలసిన గరం కోట్లు పూర్తి స్థాయిలో నేటికీ అందించలేదు. అదేవిధంగా ఏరియాల్లో సుమారు గత కొంత కాలంగా కార్మికులకు రక్షణ పరికరాలతో పాటు పనిముట్లు, టూల్స్, ట్రామర్లకు నాణ్యమైన చేతి తొడుగులు సైతం సకాలంలో అందడం లేదనే విమర్శలు ఉన్నాయి. దీనికి సింగరేణి ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమా..? అధికారుల నిర్లక్ష్యమా..? మరింకేదైనా ఉందా..? అని అనుమానాలు కలుగుతున్నాయి. ఇప్పటికైనా గెలిచిన సంఘాలు యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి, కార్మికులు గతంలో మాదిరి బాటా కంపెనీ బూట్లను సమయానికి సరఫరా చేయాలని కార్మిక వర్గం కోరుతుంది.

### గెలిచిన సంఘాల అసమర్ధతతోనే కార్మికులకు అందని ప్రయోజనాలు



సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) మందమర్రి బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్.వెంకటస్వామి

ఎన్నికల్లో గుర్తింపు సంఘం ఇచ్చిన హామీ మేరకు ఈసారి నాణ్యమైన బాట బూట్లను ఇప్పించి, వారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అదేవిధంగా కార్మికులకు నాణ్యమైన డ్రిల్ రాడ్లు, ట్రామర్లకు మామూలు చేతి తొడుగులు ఇవ్వకుండా నాణ్యమైవిన ఇవ్వాలని వీటిపై రక్షణ కమిటీలు శ్రద్ధ వహించాలని సిఐటియు గా డిమాండ్ చేస్తున్నాం.

# యువత క్రీడలపై ఆసక్తిని చూపాలి

- క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ
- పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా


వర్ధన్నపేట,02ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:



యువత క్రీడలపై ఆసక్తిని కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో క్రీడాకారులకు పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా క్రికెట్ కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యం, మానసిక ఉల్లాసంతోపాటు స్నేహ భావాన్ని పెంపొందించడానికి దోహదపడుతాయని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించి గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకువచ్చేలా క్రీడల్లో పాల్గొని రాణించాలని సూచించారు. విద్యార్థులు, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని తమకు ఇష్టమైన క్రీడలో ప్రతిభను చాటాలని, యువత క్రీడా రంగంలో రాణించేందుకు గాను తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట లక్ష్మి నరసింహ స్వామీ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణా రావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



యాదగిరి గుట్ట లక్ష్మి నరసింహ స్వామీ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , ఆల్విన్ కాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , తులసిరావు తదితరులు... స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి వేద ఆశీర్వచనాలు అందించారు.

# కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు అక్బర్‌కు మాతృవియోగం


పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వర్ధన్నపేట,02ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం వర్ధన్నపేట మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ కు మాతృవియోగం జరిగింది. వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ మాతృమూర్తి మహ్మద్ మహబూబీ (75) ఆదివారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు మృతురాలి స్వగృహానికి చేరుకొని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండారి సతీష్, నాయకులు నాంపల్లి రవీందర్, గజ్జెల సదయ్య, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, మహిళా నాయకురాలు తీగల సునీత, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర సురేందర్, సంజీవ, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలో రావినూతల గ్రామంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ నాయకులు బధ్రునాయక్ సోదరి శిరీష-విజయ్ కుమార్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ కార్యక్రమంలో, కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, టీపీసీసీ మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, రావినూతల గ్రామ శాఖ అధ్యక్షులు వట్టి రామకృష్ణ, సొసైటీ అధ్యక్షులు మైనేని నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,చేబ్రోలు వెంకటేశ్వర్లు, చేబ్రోలు మల్లికార్జునరావు, షేక్ జానీ, షేక్ బాబా, సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోవిందు,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్‌లో అన్యాయం



ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపిన కేంద్రం పై ఆగ్రహం వ్యక్తం చేసిన తెలంగాణ కాంగ్రెస్ దళం ..టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ నిరసన కార్యక్రమనికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజవర్గం నుండి కదలిన కాంగ్రెస్ సైన్యం ..కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో అన్యాయం చేసినందుకు నిరసనగా ట్యాంక్ బ్యాండ్ పై ఉన్న అంబేత్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీ.పొన్నం ప్రభాకర్ సీతక్క , ఎమ్మెల్యే లు, చైర్మన్లు, నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ .బొంతు శ్రీదేవి నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,యువకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 15లోపు పంచాయతీ నోటిఫికేషన్..

(మొదటి పేజీ తరువాయి)..

ఇబ్బంది పెట్టొద్దన్నారు. అనంతరం గరికపాడులో అనారోగ్యంతో బాధపడుతున్న తేళ్ళూరి విజయరావును పరామర్శించారు. గన్నవరం గ్రామంలో ఇటీవల మరణించిన కొటిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. వైరాలో ఇటీవల మరణించిన వెంపటి రంగారావు కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు దార్నా రాజశేఖర్ ఉప్పలమ్మ ఇచ్చిన తేనేటి విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ మాజీ ఛైర్మన్ సూతకాని జైపాల్, విజయభాయి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సి రెడ్డి, ఏఎంసి మాజీ ఛైర్మన్ రత్నం, మిట్టపల్లి నాగి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాల్లో 95 శాతం తెలంగాణకు లబ్ధి

(మొదటి పేజీ తరువాయి)..

పన్ను వాటా రూ.27 వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్లకు పెరిగినట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏ పథకం తీసుకొచ్చినా దాని లబ్ధి తెలంగాణ ప్రజలకు, తెలంగాణ రాష్ట్రానికి ఖచ్చితంగా దక్కుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# కేంద్రంపై యుద్ధమే

(మొదటి పేజీ తరువాయి)..

బీజేపీ చూపిస్తున్న వివక్ష, రాజకీయ కక్షకు బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు ఉంటే కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది గాడిద గుడ్డేనని ఎద్దేవా చేశారు. 'దేశమంటే మట్టి కాదోరు దేశమంటే మనుషులోరు' తెలుగు గేయం వినిపించి తెలుగువారి ఆకాంక్షలకు, తెలుగునేల అభివృద్ధికి మొండిచేయి చూపించారని విమర్శించారు. బడ్జెట్ కేటాయింపులు ఢిల్లీ, బీహార్ ఎన్నికల కోసమే అన్నట్టుగా ఉన్నాయన్నారు.

రాజకీయ అవసరాల కోసమే బడ్జెటా? : రాజకీయ అవసరాల కోసం బీజేపీ కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించుకుంటూ రాష్ట్రాలను విడదీస్తూ జాతి సమగ్రతను పక్కన పెట్టిందని మహేష్‌కుమార్ విమర్శించారు. బడ్జెట్‌లో దేశ సమ్మిళిత వృద్ధిని కేంద్రం కొంచెం కూడా పట్టించుకోలేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు తెలంగాణ పట్ల బీజేపీ కపట ప్రేమను చూపిస్తున్నాయన్నారు. అరకొర కేటాయింపులతో వికసిత్ భారత్ ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు. దేశ జీడీపీలో 5.1 శాతం వాటా ఉన్న తెలంగాణకు 2.10 శాతమే తిరిగి వస్తున్నదని గుర్తు చేశారు. తెలంగాణ నుంచి జీఎస్టీ, ఇతర పన్నుల రూపంలో సుమారు రూ.లక్ష వేల కోట్లు వసూలు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కనీసం రూ. 40 వేల కోట్లు తిరిగి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. బడ్జెట్‌లో విభజన చట్టం హామీలకు, మెట్రో రెండో దశకు ఇతర అభివృద్ధి పనులకు కేటాయింపులు శూన్యమన్నారు. సబ్‌కాసాత్, సబ్ కా వికాస్ అని గొప్పలకు పోయే బీజేపీకి దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలు, వారి సమస్యలు కనపడకపోవడం విడ్డూరమన్నారు. 2025-26 బడ్జెట్ కేటాయింపులు చూసి తెలంగాణ ప్రజలు బీజేపీని ఎప్పటికీ క్షమించబోరని చెప్పారు.

# రావినూతల గ్రామానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరాల జల్లు

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులకు రెండు కోట్ల రూపాయలు

సిసి రోడ్లు సైడ్ డ్రైన్లల కొరకు నిధులు విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు రావినూతల గ్రామానికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించినందుకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపిన గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టికొండ రామకృష్ణ.

